క్లుప్తంగా

సెల్‌ఫోన్ అందజేత



ఖలీల్‌వాడి: నగరంలోని నాలుగవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లమ్మ గుట్టకు చెందిన శంకర్ పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను సాంకేతిక పరిజ్ఞానం ద్వారా గుర్తించి బాధితుడికి అందజేసినట్లు ఎస్సై సంజీవ్ తెలిపారు. సెల్‌ఫోన్ పోగొట్టుకుంటే ఫిర్యాదు చేయాలని సూచించారు.

పాఠశాలకు ప్రింటర్ అందజేత



సిరికొండ: మండల కేంద్రంలో గల గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలకు జిల్లా కేంద్రానికి చెందిన లాభిషెట్టి శ్రీనివాస్ ప్రింటర్‌ను విరాళంగా అందచేశారు. పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెచ్‌ఎం కల్పనకు ప్రింటర్‌ను దాత తరపున బీఆర్‌ఎస్ నాయకులు అందచేశారు. బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, జెడ్పీటీసీ మాన్‌సింగ్, రాజేందర్, వైస్ ఎంపీపీ రాజన్న, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

కరాటేలో పతకాలు సాధించేందుకు కృషి



నిజామాబాద్‌నాగారం: జిల్లాకు చెందిన విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి కరాటేలో పతకాలు సాధించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర స్పోర్ట్స్ కరాటే డూ, టోర్నమెంట్ కమిషన్ మెంబర్‌గా నియమితులైన ఎడ్ల వెంకటేష్ వెల్లడించారు. 27 ఏళ్లుగా వేలాది మందికి కరాటేలో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.

విద్యార్థులకు యూనిఫామ్ అందజేత



ఇందల్వాయి: మండలంలోని గన్నారం ఉన్నత పాఠశాలలో చదువుకున్న ఆరుగొండ హన్మాండ్లు అనే వ్యక్తి ప్రస్తుతం ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు యూనిఫామ్ ఉచితంగా సోమవారం అందజేశారు. చదువుకున్న పాఠశాలకు సేవలు అందించడం అభినందనీయమని హెడ్‌మాస్టర్ వీరలక్ష్మి అన్నారు.

అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు



ధర్పల్లి: మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏఎస్సై దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం షీ టీమ్, సైబర్ నేరాల పట్ల ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే 100 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాజీయొద్దీన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఇంటింటికీ మొక్కల పంపిణీ



డిచ్‌పల్లి: గ్రామంలోని ప్రతి కుటుంబం తమ ఇంటి ఆవరణలో కనీసం ఆరు మొక్కలు నాటాలని డిచ్‌పల్లి మండల పరిషత్ అధికారి శ్రీనివాస్‌గౌడ్ సూచించారు. సోమవారం డిచ్‌పల్లి మండలం నడిపల్లి మేజర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఐకేపీ సహకారంతో నడిపల్లి, గాంధీనగర్ కాలనీల్లో ఇంటింటికి తిరిగి మొక్కలు పంపిణీ చేశారు. హరితహారం లో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో పండ్లు, పూల మొక్కలను నాటాలని ఎంపీవో సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కులాచారి సతీష్‌రావు, ఐకేపీ వీవోఏ లు గంగాదేవీ, దీపిక, ఈజీఎస్ సీనియర్ మేట్‌లు మహిపాల్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి భూమి పూజ

ధర్పల్లి: మండలంలోని దుబ్బాక గ్రామంలో పద్మశాలి సంఘం, గ్రామ అభివృద్ధి కమిటీ భవనాల నిర్మాణానికి సోమవారం సర్పంచ్ వెంకటేష్, వీడీసీ చైర్మన్ కోతి శేఖర్ రెడ్డి భూమి పూజ చేశారు. పనులు సకాలంలో పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రతాప్ గౌడ్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, అర్జున్, అశోక్ కుమార్, మహిపాల్ పాల్గొన్నారు.

పాలకులకు కన్పించని గుంతలు!

- నగరంలో ధ్వంసమైన రోడ్లు
- ఇబ్బందుల్లో వాహనదారులు



హమాల్‌వాడిలో గుంతలు పడ్డ రోడ్డు

నిజామాబాద్ సిటీ : రోడ్లపై ఎక్కడైనా గుంతలు పడితే అధికారులు స్పందించి వాటిని వెంటనే పూడ్చివేయించేవారు. ప్రస్తుతం పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. రోడ్ల మరమ్మతులకు సంబంధించి ఇటు అధికారులు అటు పాలకులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఫలితంగా నిజామాబాద్ నగరవాసులు రోడ్లపై వెళ్లేందుకు నరకయాతన అనుభవిస్తున్నారు. నగరంలోని హమల్‌వాడిలో రోడ్లు వాహనదారులను హడలెత్తిస్తున్నాయి. రోడ్లపై గుంతలు పడటంతో ఇటీవల కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్లపై నీళ్లు నిలిచి ఉండి ఎక్కడ గుంతలు ఉన్నాయో తెలియని పరిస్థితి నెలకుంది. నిర్మలా హృదయ కాన్వెంట్ స్కూల్ నుంచి హమల్‌వాడి చౌరస్తా, సాయిబాబా మందిరం పక్కన మార్గం, నాందేవ్‌వాడ రైల్వే ఓవర్ బ్రిడ్జి, శివాజీచౌక్ రోడ్డుపై గుంతలు ఏర్పాడ్డాయి. ఈ మార్గం ఎప్పుడు రద్దీగా ఉండటంతో వాహనాలు ఒకదాని వెనుకాల మరోక వాహనం వెళ్లే వెనుక వాహనాలు గుంతలు గమనించకుండా అందులో దిగబడుతున్నాయి. దీనివల్ల వాహనదారులు కొన్ని సందర్భాలలో అదుపుతప్పి పడిపోతున్నారు. ప్రస్తుతం ఉన్న గుంతలు పెద్దవిగా మారకముందే గుంతలను తాత్కలికంగానైనా మూయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. రాత్రివేళలో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉండటంతో వాహనాలు చెడిపోతున్నాయని ఆవేదన చెందుతున్నారు. గతంలో రోడ్డుపై ఎక్కడైనా గుంతలు పడితే అధికారులు స్పందించి వెంటనే సమస్యలను పరిష్కరించేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదని చెబుతున్నారు. కొత్తగా రోడ్డు వేసేంత వరకు పరిస్థితి ఇలాగే ఉంటే ప్రమాదాలు చోటుకుంటున్నా పాలకులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మరమ్మతులు చేపట్టాలి



శివాజీచౌక్ నుంచి హమల్‌వాడి చౌరస్తా వరకు రోడ్డు అధ్వానంగా మారింది. రెండేళ్ల కిందట వేసిన రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు పడ్డాయి. రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి. కొత్త రోడ్డు వేయడం ఆలస్యమైతే గుంతలను పూడ్చేందుకు చర్యలు తీసుకోవాలి.

-వెంకట్, నాందేవ్‌వాడ

ఫిర్యాదు చేసినా పట్టించుకోరు



నిర్మలా హృదయ స్కూల్ నుంచి శివాజీచౌక్ వరకు రోడ్డు గుంతలమయంగా మారింది. మాజీ మేయర్ సంజయ్ హయంలో రోడ్డుపై గుంతలు పడగానే వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి వాటిని పూడ్చివేయించేవారు. ప్రస్తుతం ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదు.

- సీహెచ్ సాయిలు, అంబేద్కర్ కాలనీ

న్యాయం చేయాలని రైతుల వినతి



కలెక్టరేట్‌కు తరలివచ్చిన బాధిత రైతులు

సుభాష్‌నగర్: నవీపేట్ మండలంలోని బినోలకు చెందిన 8 మంది రైతుల పట్టా భూమి అసైన్డ్ భూమిగా ధరణిలో చూపిస్తుందని, ఏడాదిన్నరగా తిరుగుతున్నా ఫలితం లేకుండా పోయిందని, వెంటనే న్యాయం చేయాలని బాధిత రైతులు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ సర్వేనెంబర్ 865, 866, 867లోగల భూమి శేత్వార్, కాస్ర పహాణీల్లోనే కాకుండా తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ఇచ్చిన కొత్త పాస్‌బుక్కుల్లోనూ పట్టా భూమిగా ఉందన్నారు. కానీ ధరణిలో మాత్రం అసైన్డ్ భూమిగా వస్తోందని, తద్వారా తమ భూములను అమ్ముకోలేక, వారసుల పేరు మీదకు మార్చుకోలేక పోతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. ఏడాదిన్నరగా తిరుగుతున్నామని, రేపు, మాపు అంటూ అధికారులు కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే ఆ భూమిని సర్వే చేసి పట్టా భూమిగా మార్చి న్యాయం చేయాలని వారు కోరారు. రామన్నోళ్ల పుష్ప, కొక్కెర పెద్ద గంగామణి, నీరడి నాగమణి, చిక్కెల నరేష్, ఆసది మల్కమ్మ, ఎర్రోళ్ల పోసాని, సుగుణ, తదితరులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌ను కలిసిన ఏజీపీ



ఖలీల్‌వాడి: నిజామాబాద్ అదనపు జిల్లా కలెక్టర్ యాదిరెడ్డిని అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ యెండల ప్రదీప్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. న్యాయస్థానాలలో ప్రభుత్వ పరంగా ఉన్న సివిల్ దావాలు, వాటి ప్రస్తుత స్థితి తదితర అంశాలపై చర్చించారు.

మణిపూర్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి



ఖలీల్‌వాడి: మణిపూర్‌లో చెలరేగిన హింసను అరికట్టడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని బీఎల్పీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక దళితులు, గిరిజనులు, మైనారిటీలపై దాడులు ఎక్కువయ్యాయని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు చెన్నయ్య, సబ్బని లత, షేక్ హుస్సేన్, కె.మధు, మేకల రాజేందర్, శ్రీమాన్, యెడ్ల రాము, బంగారు సాయిలు, పులి జైపాల్, హైమద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

వెల్‌నెస్ సెంటర్‌ను మార్చాలని వినతి



కమిషనర్ మకరంద్‌కు జ్ఞాపికను అందజేస్తున్న రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు



ఆర్డీవో రాజేంద్రకుమార్‌కు..

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ మంద మకరంద్, ఆర్డీవో రాజేంద్ర కుమార్‌ను సోమవారం ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మామిడ్యాల రవీందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు కలిసి సన్మానించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్న వెల్‌నెస్ సెంటర్‌ను మున్సిపల్ ఆఫీస్ అవుట్ హౌస్‌కు మార్చాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పి.ఆశయ్య, గంగాధర్, జగత్‌రెడ్డి, లింగయ్య, గంగాకిషన్, రంగయ్య, దయాకర్, తదితరులున్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



ఇందల్వాయిలో పాలాభిషేకం చేస్తున్న వీఆర్‌ఏలు



హైదరాబాద్‌లో సీఎం కేసీఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ట్రెసా ప్రతినిధులు

సాక్షి, నెట్‌వర్క్: వీఆర్‌ఏల ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో సీఎం కేసీఆర్‌తో పాటు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ట్రెసా రాష్ట్ర అధ్యక్షుడు వంగా రవీందర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి గౌతమ్‌కుమార్ సోమవారం హైదరాబాద్‌లో సీఎం కేసీఆర్‌ను కలిసి వీఆర్‌ఏల క్రమబద్ధీకరణ, డిప్యూటీ కలెక్టర్ల పదోన్నతలు కల్పించేందుకు సానుకూల నిర్ణయం తీసుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

గుర్తింపు కార్డులు ఇవ్వాలి



సుభాష్‌నగర్: ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని ట్రాన్స్‌జెండర్లు సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలియజేశారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ప్రజావాణిలో అందజేశారు. ఈసందర్భంగా ట్రాన్స్‌జెండర్లు రక్ష, అలకనంద మాట్లాడుతూ ఆసరా పింఛన్, ఆధార్‌కార్డు, ఆరోగ్యశ్రీ, ఓటరు గుర్తింపు కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యా, ఉద్యోగ, ఉపాధిలో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించి ఆదుకోవాలని కోరారు.

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



నిజామాబాద్ స్నేహ సొసైటీలో చిన్నారులతో కలిసి కేక్ కట్ చేస్తున్న జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు



అర్బన్ ఎమ్మెల్యే కార్యాలయంలో నగర మేయర్ నీతూ కిరణ్, సుడా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి..

సాక్షి, నెట్‌వర్క్: మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం బీఆర్‌ఎస్‌కు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా నిర్వహించారు. అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో మేయర్ దండు నీతూకిరణ్, సుడా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, స్నేహ సొసైటీలో వికలాంగ పిల్లలతో కలిసి జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు కేక్‌కట్ చేశారు. మల్లారం లింగేశ్వర గుట్టపై ఐడీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, ఎంపీపీ బానోత్ అనూష ప్రేమ్‌నాయక్, జడ్పీటీసీ సుమలత పూజలు చేశారు. మోపాల్‌లో ఐడీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మొచ్చ శ్రీనివాస్ సంబరాలు చేసుకున్నారు.

సైక్లింగ్‌లో పతకాలు కైవసం



నిజామాబాద్‌నాగారం: మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా ఓపెన్ సైక్లింగ్ పోటీలు నిర్వహించారు. క్రీడాకారులు యశ్వంత్, శిల్పాచౌహాన్ వెండి, కాంస్య పతకాలు సాధించారు. సైక్లింగ్ సంఘం అధ్యక్షుడు మల్లారెడ్డి, రాష్ట్రకార్యదర్శి దత్తాత్రేయ, జిల్లా కార్యదర్శి విజయ్‌కాంత్ రావు అభినందించారు.

కార్మికుల డిమాండ్లపై స్పందించాలి



డిచ్‌పల్లిలో ఆందోళన చేస్తున్న పంచాయతీ కార్మికులు,



జక్రాన్‌పల్లిలో..

సాక్షి, నెట్‌వర్క్: ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోక పోవడం శోచనీయం అని పీసీసీ ప్రధాన కార్యదర్శి కాటిపల్లి నగేష్ రెడ్డి, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జిన్నా రవు రాజేశ్వర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిచ్‌పల్లిలో సమ్మె చేస్తున్న కార్మికులకు వారు మద్దతు తెలిపారు. అదేవిధంగా సిరికొండలో ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి రమేశ్ కార్మికులకు సంఘీభావం ప్రకటించారు. ధర్పల్లిలో కార్మికులు వంటావార్పు చేసి నిరసన తెలియజేశారు. ప్రభుత్వం స్పందించే వరకు సమ్మె కొనసాగిస్తామని జక్రాన్‌పల్లి మండల పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నవీన్, బానుచందర్ వెల్లడించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని కాంగ్రెస్‌కు చెందిన మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి, కాంగ్రెస్ కిసాన్ ఖేత్ జిల్లా అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి, మండల అధ్యక్షుడు సాయిరెడ్డి మోపాల్‌లో సమ్మె చేస్తున్న కార్మికులకు హామీ ఇచ్చారు.

ఓటు వినియోగంపై అవగాహన



ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

నిజామాబాద్‌సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం ఖానాపూర్, కాలూర్, గుండారాం గ్రామాల్లో ఓటింగ్ నిర్వహణపై అధికారులు స్థానికులకు అవగాహన కల్పించారు. ఈవీఎం పనితీరుపై వివరించారు. ఇన్‌చార్జి సంధ్య, వీఆర్‌ఏ అర్జున్ పాల్గొన్నారు.

సిరికొండ: మండల పరిషత్ కార్యాలయంలో బూత్ లెవల్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లకు మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్‌రెడ్డి సోమవారం ఎన్నికల నిర్వహణ ప్రక్రియ, విధులు, ఓటర్ల జాబితా సవరణ తదితర అంశాలపై వివరించారు. ఉప తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంఆర్‌ఐ గంగరాజం, ఏఆర్‌ఐ నాగన్న, ఎంపీఎస్‌వో వినయ్‌గౌడ్ పాల్గొన్నారు.

కార్మికులకు జీవన భృతి ఇవ్వాలి

సుభాష్‌నగర్: రాష్ట్రంలోని 14 రంగాల కార్మికులకు రూ.5వేలు జీవనభృతి ఇవ్వాలని భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బండారి గంగాధర్ డిమాండ్ చేశారు. సోమవారం ఈమేరకు ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ 60 ఏళ్ల నిండిన కార్మికులకు పింఛన్లు ఇవ్వాలని, ఈఎస్ఐ ఆస్పత్రి సౌకర్యం, లేబర్ కార్డు ఉన్న కార్మికులకు బతికినంత కాలం కార్డు వర్తింపజేయాలన్నారు. భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘాలకు పట్టణంలో వెయ్యి గజాలు, మండలాల వారీగా 500 గజాల స్థలం ఇవ్వాలన్నారు. బయోమెట్రిక్ కార్డు పద్ధతిని తొలగించాలని, పాత పద్ధతినే అమలుపర్చాలని కోరారు. అనర్హులకు లేబర్ కార్డులు ఇవ్వవద్దని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేకుంటే ఆందోళనలను ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు పి వేణు, ఎస్‌కే ఆరీఫ్, రామాంజనేయులు, బాబురావు, శాంతయ్య, దత్తాద్రి, సురేష్, రాజు, సాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న భవన నిర్మాణ కార్మికులు

యువజన అధ్యక్షుడి నియామకం



నిజామాబాద్‌నాగారం: జిల్లా మున్నూరు కాపు సంఘం యువజన అధ్యక్షుడిగా కుంట సంజీవ్ పటేల్ నియమితులయ్యారు. రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ సోమవారం హైదరాబాద్‌లో ఆయనకు సోమవారం నియామక పత్రం అందజేశారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,050	వెండి (కిలో)	77,600
22 క్యారెట్స్	56,286		- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సిడ్	200
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	700

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	110	140	గాజరుగడ్డ	40	60
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	70	100
బీరకాయ	60	80	దోసకాయ	20	40
దొండకాయ	10	20	ఆలుగడ్డ	17	30
బీర్నీసుకాయ	70	100	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిపువ్వు	50	70
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	30	50	చామగడ్డ	40	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	30	50
పుదీనా	40	60	చిక్కుడుకాయ	50	
క్యాప్సికం	60	80			

- ఇందూరు

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఓపెన్‌హైమర్ (ఇంగ్లీష్) -10.10, 7.00, 10.30 సామజవరగమన(తెలుగు)-4.30
స్క్రీన్-2	బేబి-2023(తెలుగు)-10.00, 4.40 ఓపెన్‌హైమర్ (ఇంగ్లీష్) - 1.10 హిడింబ(తెలుగు)-7.40 సామజవరగమన(తెలుగు)-10.30
స్క్రీన్-3	బేబి-2023(తెలుగు) - 1.00, 7.30, 10.40 ఓపెన్‌హైమర్ (ఇంగ్లీష్) - 4.00

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	బార్బీ (ఇంగ్లీష్) - 10.35 హెర్‌చాప్టర్-1 (తెలుగు)-1.15 బేబి(తెలుగు)- 3.40,7.10, 10.40
స్క్రీన్-2	ఓపెన్ హైమర్ (ఇంగ్లీష్) -10.30, 2.30, 6.30, 10.30
స్క్రీన్-3	బేబి(తెలుగు)-10.40 బార్బీ(ఇంగ్లీష్)-2.10,7.40 అన్నపూర్ణ ఫొటో స్టూడియో - 4.50 మిషన్ ఇంపాజిబుల్(ఇంగ్లీష్)-10.20
స్క్రీన్-4	హత్య(తెలుగు)-10.50 7.30 సామజవరగమన(తెలుగు)-1.35 హిడింబ(తెలుగు)-4.35,10.15
దేవి	మహావీరుడు (తెలుగు)
నటరాజ్	హత్య (తెలుగు)
లలితామహల్	సామజవరగమన(తెలుగు)
విజయ్	బేబి

సంక్షిప్తం

విద్యా వలంటీర్‌కు విరాళం

సిరికొండ : మండల కేంద్రంలో గల ప్రభుత్వ పాఠశాలలో విద్యా వాలంటీర్‌కు ఒక నెల వేతనంను జెడ్పీటీసీ మాన్‌సింగ్, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సంతోష్‌రెడ్డిలు విరాళంగా అందచేశారు. పాఠశాలలో హెచ్‌ఎం సీతాదేవికి ఐదు వేలను సోమవారం అందించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

మూడవటౌన్ ఎస్సై బాధ్యతల స్వీకరణ

ఖలీల్‌వాడి: నగరంలోని మూడవ టౌన్ ఎస్సైగా ప్రవీణ్‌కుమార్ సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. ఆదిలాబాద్ నుంచి ఆయన బదిలీపై వచ్చారు.

ప్రభుత్వం ఆదుకోవాలి

తెయూ(డిచ్‌పల్లి): ఉస్మానియా యూనివర్సిటీలో కాంట్రాక్టు అధ్యాపకుడిగా పని చేస్తూ మృతి చెందిన డాక్టర్ మదన్ మోహన్‌లాల్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని తెయూ కాంట్రాక్టు అధ్యాపకులు డిమాండ్ చేశారు. సోమవారం వారు క్యాంపస్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

నేడు జిల్లాకు రథయాత్ర

నిజామాబాద్‌అర్బన్: పాత పెన్షన్ సాధన సంకల్ప రథ యాత్ర మంగళవారం జిల్లాకు చేరుకుంటుందని టీఎస్‌సీపీఎస్‌ఈయు జిల్లా అధ్యక్షుడు రవికిరణ్ తెలిపారు. ఉదయం స్థానిక నీల కంఠేశ్వర్ ఆలయం నుంచి రాజీవ్ గాంధీ ఆడిటోరియం వరకు బైక్ ర్యాలీ అనంతరం, న్యూ అంబేడ్కర్ భవన్‌లో సమావేశం ఉంటుందన్నారు.

ముగిసిన సప్తాహం

నిజామాబాద్‌సిటీ: అధిక శ్రావణ మాసం పురస్కారించుకుని రైల్వే స్టేషన్ రోడ్డు అఖిల భారతీయ భగవద్గీత కేంద్ర ప్రచార మండలి గీత భవనంలో వారం రోజులుగా కొనసాగిన గీత పారాయణ సప్తాహం సోమవారం ముగిసింది. ఈనెల 18 నుంచి గీత సామూహిక పారాయణంతో పాటు విష్ణు సహస్ర నామ పారాయణ చేసినట్లు మేడిచర్ల ప్రభాకర రావు, జనగామ చంద్రశేఖర శర్మ ,అరెట్టి లక్ష్మీ నారాయణ, వెంకట స్వామి, గంగాధర్ తెలిపారు.

ఆర్థిక సాయం

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం గొల్లగుట్ట తండాలో మృతి చెందిన బాదవత్ శివలాల్ కుటుంబ సభ్యులను పీసీసీ ప్రధాన కార్యదర్శి కె.నగేష్‌రెడ్డి పరామర్శించి ఆర్థిక సాయం అందించారు.

పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

రుద్రూర్: కోటగిరి మండలం టాక్లీ, హెగ్డోలి, సోంపూర్, సాలూర మండలం హున్సా గ్రామాల్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు కృష్ణ చైతన్య, సాయి చరణ్, దినేష్ సోయా పంటను పరిశీలించారు. వర్షాల వల్ల సోయా నీట మునగడంతో పొగాకు లద్దె పురుగు ఆశించినట్టు గుర్తించినట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. రైతులు ఎప్పటికప్పుడు పంటను ఆశించిన పురుగుల నివారణకు వ్యవసాయాధికారుల దృష్టికి తీసుకొచ్చి మందులు పిచికారి చేయాలని సూచించారు.